# మెడలోను మాల వేయవే

## శ్రీమతి సరస్వతి భట్టార్ గారి సౌజన్యంతో

చల్లాలమ్మ గొల్ల భామరా
గోపాల కృష్ణా సరాసాలాడి చెంగు లిడవరా

మెడలోను మాలవేయవే
ఓయమ్మ నన్ను మత్స్యావతారుడనవే
మెడలోను మాల వేసెదా
గోపాల బాల మత్స్యావతారుడనెదా

కుప్పి కుచ్చుల జడ వేయవే
ఓ యమ్మ నన్ను కూర్మావ తారుడనవే
కుప్పి కుచ్చుల జడ వేసెదా
గోపాల బాలా కూర్మావ తారుడనెదా

వడిలోనా నాణెమేయవే

ఓ యమ్మ నన్ను వరహావా తారుడనవే

వడిలోన నాణెమేసెదా

గోపాల బాలా వరహావా తారుడనెదా

నాణ్యమయినా నగలు వేయావే

ఓ యమ్మ నన్ను నరసింహ తారుడనవే

నాణ్యమయిన నగలూ వేసెదా

గోపాల బాలా నరసింహ తారుడనెదా

వంటి నిండ గంధము పూయవే

ఓయమ్మ నన్ను వామనావ తారుడనవే

వంటి నిండా గంధము పూసెదా

గోపాల బాలా వామనావ తారుడనెదా

పాలు పోసి బువ్వా పెట్టవే

ఓ యమ్మ నన్ను పరశురాముడనీ పిలువవే

పాలూ పోసి బువ్వ పెట్టెదా

గోపాల బాల పరశూ రాముడని పిలిచెదా

ఆవులున్నా బాలుననవే

ఓ యమ్మ నన్ను అయోధ్యా రాముడనవే

ఆవులున్న బాలుడనెదా

గోపాల బాలా అయోధ్యా రాముడనెదా

నెమలి ఈక తలను పెట్టావే

ఓ యమ్మ నన్ను నవమోహనాంగు డనవే

నెమలి ఈక తలను పెట్టెదా

గోపాల బాలా నవమోహనాంగు డనెదా

బుద్ధి బలము తోడునీయవే

ఓయమ్మ నన్ను బుద్ధావతారుడనవే

బుద్ధి బలము తోడునిచ్చెదా

గోపాల బాలా బుద్ధావతారుడనెదా

కళ్ళనిండ కాటుక పెట్టవే

ఓ యమ్మ నన్నూ కలికావతారుడనవే

కళ్ళా నిండ కాటుక పెట్టెదా

గోపాల బాలా కలికావతారుడనెదా

మెడలోను మాల వేయవే

ఓ యమ్మ ||